నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ కాలేజీ,క్రీస్తుజ్యోతి విద్యాలయం లోఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి సోమ వారం తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహి స్తున్న తీరును నిశితంగా పరిశీ లించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి పలు సూచనలు చేశారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



ప్రైవేట్ స్కూల్ బస్సులకు సైడ్ జాలీలు బిగించాలి

నవతెలంగాణ- జడ్చర్ల

ప్రైవేట్ స్కూల్ బస్సులకు సైడ్ జాలీలు బిగించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్. ప్రైవేట్ స్కూల్ బస్సులకు సైడ్ జాలీలు (కంచె) బిగించాలని ఏర్పాటు చేయాలని స్థానిక ఎంఈఓ మంజుల దేవి కి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలుగు సత్తయ్య మాట్లాడుతూ జడ్చర్ల మండల పరిధిలో గల ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్ , పొల్యూషన్ కంట్రోల్ అదేవిధంగా స్కూల్లో పనిచేస్తున్నటు వంటి టీచర్స్ కు చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు.తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని తీసుకున్నటువంటి వారిని, బస్సుల్లో పిల్లల్ని బస్సు సామర్థ్యానికి మించి ఎక్కించుకొని పిల్లలకు ఇబ్బంది కలిగిస్తున్న బస్సులను తనిఖీ చేయాలని అదేవిధంగా కచ్చితంగా బస్సుల్లో క్లీనర్ లను ఉంచాలని రాంగ్ రూట్లో వెళ న్నటువంటి స్కూల్ బస్సుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌గా కోనేటి పుష్పలత ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ- జడ్చర్ల

మునిసిపల్ చైర్మన్ గా 14వ వార్డు కౌన్సిలర్ కోనేటి పుష్పలత సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .గత మున్సిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మి పై సొంత పార్టీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఆమె చైర్మన్ పదవి కోల్పోయారు దీంతో నూతన చైర్మన్ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి సోమవారం ఎన్నికకు మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తగు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల ను అంతా ఒకరోజు ముందుగానే క్యాంపుకు తరలించి 18 మంది కౌన్సిలర్లు మాజీ మంత్రి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తో సమావేశమై అందరితో ఏకాభిప్రాయం కుదిరాక 14వ వార్డు కౌన్సిలర్ అయిన కోనేటి పుష్పలత ను ఏకగ్రీవంగా ఎన్నుకోవలసింది గా సూచించారు . నూతన చైర్మన్ గా కోనేటి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించి ధృవీకరణ పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డిఓ నవీన్ కుమార్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. కార్యక్రమానికి చివరలో మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి హాజరై నూతన చైర్మన్ కోనేటి పుష్పలత కు అనుకూలంగా వ్యవహరించారు.



డెంగ్యూ వ్యాదితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- నవాబ్ పేట

డెంగ్యూ వ్యాది పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ ఆదేశాను సారంగా గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటించారు. మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో డెంగు వ్యాధి సోకిన కారణంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ ఆదేశానుసారంగా గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,దోమల ద్వారా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా నీరు నిలువ ఉండే ప్రదేశాలను సరి చేసుకోవాలని,దోమలు కుట్టకుండా చూసుకోవాలని దోమతెరలు వాడడం మస్కిటో కాయిన్స్ వాడడం నిండు వస్త్రాలను ధరించడం లాంటివి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాసులు ఫార్మసిస్టు రాఘవేందర్ హెల్త్ అసిస్టెంట్లు శరభలింగం, శ్రీనివాస్ స్థానిక ఏఎన్ఎం సంతోష ఆశాకార్యకర్తలు నాగమణి,పద్మావతి పాల్గొన్నారు.



ఎన్టీఆర్ కళాశాల పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాల ప్రాంగణంలో 2024 -25 విద్యాసంవత్సరానికి సంబంధించి దరఖాస్తులను నవంబర్ 20వ తేది వరకు రెగ్యులర్ పి.జి కోర్సులైన ఎంఏ (తెలుగు), ఎం.ఎస్సీ జువాలజీ, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టులో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.వి.రాజేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత కోర్సుల్లో డిగ్రీ పాసైన విద్యార్థులు, కౌన్సిలింగ్ కుహాజరుకాని అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్స్ కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, మూడు పాస్పోర్ట్ సైజ్ పోటోలు వెంట తెసుకుని నిర్దేశిత గడువులోగా కళాశాలలో సంబంధిత కోర్సు విభాగాధిపతులను కలవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకోసం 9640414429 సెల్ నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ తాండ గ్రామపంచాయితీలో సభావత్ భద్రు నాయక్(60) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం సభావత్ భద్రు నాయక్ అంత్యక్రియలకు 5 వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్, నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ నర్సింహా నాయక్, బాబ్య నాయక్, బాల్ కోటి నాయక్, బాబు, గ్రామ పెద్దలు హిర్య నాయక్, వెంకటేష్ నాయక్, బాలునాయక్ తండావాస్తవ్యులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పశుగణనకు ప్రజలందరూ సహకరించాలి

నవతెలంగాణ-మిడ్జిల్

తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశువులు , గొర్రెలు ,మేకల గణనకు ప్రజలందరూ ఎన్యుమరేటర్లుకు సహకరించాలని వెటర్నరీ డాక్టర్ శివరాజ్ తెలిపారు.21వ అఖిలభారత పశుగణన సందర్భంగా సోమవారం మిడ్జిల్, కొత్తపల్లి,బోయిన్పల్లి, మున్ననూరు, వేముల మరియు దోనూరు గ్రామాలలో ప్రారంభం చేశారు.ఈనెల 18వ తేదీ నుండి ఫిబ్రవరి 2025 వరకు ప్రతి గ్రామంలో ఎన్యూమరేటర్లచేత ప్రతి ఇంటిదగ్గరకు వచ్చి పశుగణనను నమోదు చేస్తారని ఆయన తెలిపారు, మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణ రంగ అభివృద్ధి మరియు పథకాల రూపకల్పనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్య సిబ్బంది శివ, గోపాల మిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవ తెలంగాణ-మిడ్జిల్

మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు ఎంతో కృషి చేసున్నారని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళల సంఘాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యురాలకు పెరటి కోళ్ల మహిళా సంఘం మం డల అధ్యక్షురాలు షమీమ్ బేగంతో కలిసి పంపిణీ చేశారు.మహిళా సంఘ సభ్యులం దరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మహిళా సమాఖ్యకు రావడంతో మహిళా సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో జ్యోతి అల్వాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, మున్నా నూరు మాజీ సర్పంచ్ జంగయ్య, ఏపిఎం రామ్ దాస్ నాయక్, వెలుగు సిబ్బంది,యాదమ్మ, ప్రకాష్, క్రాంతి, కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, బాలస్వామి,మహిళా సంఘాల అధ్యక్షురాలు, సభ్యురాలు పాల్గొన్నారు.



విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

నవతెలంగాణ- నవాబ్ పేట

పోమాల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మాపూర్ ఫీడర్ ఉదయం 09గంటల నుంచి సాయంత్రం 06గంటల వరకు, కార్కొండ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రుద్రారం ఫీడర్, లోకిరేవు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న లోకిరేవు ఫీడర్లకు 09 గంటల నుండి మధ్యాహ్నం 01గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఇప్పటూరు సబ్ స్టేషన్ పరిధిలోని కారూర్ ఫీడర్ ,లోకిరేవు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రేకులచౌడాపూర్ ఫీడర్ లకు మధ్యాహ్నం 02గంటల నుండి సాయత్రం 06గంటల వరకు విద్యుత్ తీగల మరమత్తుల కారణంగా కంప చెట్ల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేశామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని మండల ఏఈ సంతోష్ కోరారు.

చేదెక్కిన చెరుకు


- రైతుకు దక్కని మద్దతు ధర
- సరుకు అమ్మి నెలరోజులు దాటినా... రాని బిల్లులు
- సరైన ప్రోత్సాహమిస్తే... సాగు పెరిగే అవకాశం
- ఏటా పెరుగుతున్న సాగు ఖర్చు
- అవకాశాలున్నా.. సాగుకు ముందుకు రాని రైతులు

జిల్లాలో ఇప్పటి వరకు సాంప్రదాయ పంటలైనా పత్తి,వరి, మొక్క జొన్న పంటలను అధికంగా సాగు చేసేవారు. దిగుబడులు తగ్గడం సాగు ఖర్చులు పెరిగి గిట్టుబాటు కాకపోవడం వల్ల ప్రత్యమ్నాయ పంటలవైపు రైతులు దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో గతంలో చెరుకు అత్యల్పంగా సాగు చేసేవారు.గత రెండేళ్లుగా క్రమంగా చెరుకు సాగుచేసే రైతుల సంఖ్య పెరుగుతోంది.అనూహ్యంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. సాగు పెరుగుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర, మార్కెట్ రంగాన్ని ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యింది. ఉమ్మడి జిల్లాలో ఉన్న కృష్ణవేణి చెరుకు కంపెనీ యాజమాన్యం సరుకు కొనుగోలు చేసి నెలలు గడిచినా... బిల్లులు ఇవ్వడం లేదనే విమర్శలు వస్తున్నాయి..



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో చెరుకు కోత దశలో ఉంది.అత్యదికంగా వనపర్తి జిలాలో 12వేల ఎకరాలు జూరాల,ఆత్మకూరు, అమరచింత గద్వాల జిల్లాలో 8 ఎకరాలు ధరూరు, అలంపూర్, ఇటిక్యాల మండలాల పరిధిలో అత్యధికంగా చెరుకు సాగు చేస్తారు.ప్రాజెక్టుల నీళ్ల రావడంతో నాగర్‌కర్నూల్ మూడు వేలు, చెరుకు పంటను సాగు చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 2 వేల ఎకరాలు కోయిల్‌సాగర్ పరిధిలో చెరుకు సాగు చేస్తారు.దిగుబడి వచ్చిన చెరుకును వనపర్తి జిల్లా కోత్తకోట పరిధిలోని కృష్ణవేణి చెరుకు కంపెనీకి తీసుకెళ్తారు. చెరుకు పంటకు కేంద్రం ఇచ్చే మద్దతు ధర పెరిగిన ఖర్చుకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని రైతులు తెలిపారు.గతేడాది క్వింటాలుకు రూ. 305 ఉండగా టన్నుకు రూ. 3050 ఇస్తున్నారు. బాగా దిగుబడి వస్తే.... ఎకరాలో 50 టన్నులు దిగుబడి వస్తోంది. ఎకరాకు రూ. 30 వేలకు పైగానే ఖర్చు అవుతోంది. ప్రస్తుతం ఉన్న ధర వల్ల 50 టన్నులకు లక్షా 52వేల 500 లు వస్తోంది.



పెట్టుబడి ఎకరాకు రూ. 80 వేలకు పైగానే వస్తోంది. ఏడాది పాటు కష్టపడితే వచ్చే ఆదాయం కేవలం రూ. 22500 మాత్రమే. నెలకు రైతుకు వచ్చే ఆదాయం రూ.1875 లు వస్తున్నాయి. గిట్టుబాటు కాని సాగు వల్ల ఇప్పటికే గద్వాల, వనపర్తి జిల్లాలో రైతులు చెరుకు సాగు చేయడం మానేశారు. కేంద్రం మద్దతు ధర పెంచి ఆదుకోవాలని రైతాంగం కోరుతున్నారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలో ఉన్న కృష్ణవేణి చెరుకు కంపెనీ బిల్లులు సకాలంలో ఇవ్వడం లేదు. అక్కడ పనిచేస్తున్న కార్మికులను సైతం ఇబ్బందులు పెడుతూ... నెలల తరబడి తిప్పుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోనే ఏకైక కంపెనీ ఉండటం చేత రైతులు తప్పనిస్థితిలో ఆకంపెనీకే చెరుకు అమ్ముకోవాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో మరో కంపెనీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చెరుకును అమ్ముకోవడానికి మార్కెట్ వ్యవస్థ కల్పించాలని రైతు సంఘాలు కోరారు.

ఏడాది పాటు కష్టం చేస్తే వచ్చేది తక్కువే...

పత్తి, వరి, మొక్క జొన్న ఏ పంటయినా.. నాలుగు నెలలు కష్టపడాలి. చెరుకు పంటకు ఏడాది కష్టపడితే వచ్చేది అరకొరగానే ఉంది.ముఖ్యంగా ఇతర పంటలు వేసుకుంటే... నాలుగు నెలలకే పంట వస్తోంది. మిగితా రోజుల్లో ఇతర పంటలు సాగు చేసుకోవచ్చు.

మధుసూదన్‌రెడ్డి, తుమ్మల్‌సూగూర్, నాగర్‌కర్నూల్ జిల్లా

చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

జిల్లాలోని జూరాల పరిధిలో చెరుకు పంటను అధికంగా సాగు చేస్తున్నారు. కేంద్రం చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.ముఖ్యంగా ప్రయివేటు కంపెనీలతో పాటు చెరుకు అమ్ముకోవడానికి మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

పుట్టా ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

నేడు ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాలు

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాదిపూర్తైన సందర్బంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శిల్పారామం లో మంగళవారంసాయంత్రం 5.30 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆధ్వర్యం లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై రూపొందించిన సంగీత,నాటక,నృత్య స్కిట్ ను ప్రదర్శించనున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ విజయేందిర బోయి అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శిల్పారామం లో వేదిక,సౌండ్ అండ్ లైటింగ్,కళాకారులకు బస,బోజన వసతి,కార్యక్రమం కు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుతెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ నెల19 నుంచి డిసెంబర్ 7వరకు ప్రజాపాలన కళాయాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రతి రోజూ జిల్లాలో 3 గ్రామాల్లోప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లు, ఏడాది కాలం లో అమలు చేసిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు .ఈ సమావేశంలో డీఆర్ ఓ రవి కుమార్,జడ్పీసీఓ. వెంకట రెడ్డి వెంకట రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,డిపిఆర్.ఓ శ్రీనివాస్,డిఆర్డి.ఓ నర్సింహులు పాల్గొన్నారు.



యాంటి ర్యాగింగ్ పై అవగాహన

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు యాంటి ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, దాని పర్యవసానాలు, బాధితులకు అందుబాటులో ఉన్న రక్షణ మార్గాలు గురించి అవగాహన కల్పించినట్లు వారు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం ఎలా ప్రభావితమవుతుందో వివరించారు. ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు.ర్యాగింగ్ అనేది కఠినమైన నేరంగా పరిగణించబడుతుంది.బాధితులు న్యాయ సహాయం పొందేందుకు పోలీసు శాఖ, విద్యాసంస్థలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ర్యాగింగ్ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, శిక్షార్హులవుతారని హెచ్చరించారు.అనంతరం యాంటి ర్యాగింగ్ పోస్టర్లను కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ రామా దేవి, అధ్యాపకులు, రూరల్ సీఐ గాంధీ, ఇతర పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీలకు సమగ్ర కులగలను చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 53 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ లు అన్నారు సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ లో నిర్వహించిన బీసీ కుల సంఘాల, ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చినటువంటి బీసీ సంఘం చైర్మన్ కు వారు వినతి పత్రం అందించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వేణుగోపాల్ ఏతివృత్తిదారుల సమన్వయక కమిటీ నాయకులు ఎం జనార్ధన్ వృత్తిదారుల సంఘం నాయకులు పెదిరిపాడు వీరప్ప. వి హనుమంతు. రజక వృత్తిదారుల సంఘం నాయకులు శ్రీనివాసులు. నర్సింలు. పాల్గొన్నారు



రిజర్వేషన్స్ పై బీసీ సంఘాల అభిప్రాయం తీసుకుంటాం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అంశంపై ప్రభుత్వ శాఖలు బీసీ సంఘాల అభిప్రాయం తీసుకుంటామని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ బూసాని వెంకటేశ్వర రావు అన్నారు. బిసి రిజర్వేషన్ల కల్పన పేర్కొనే విషయంపై వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రజాభిప్రా య సేకరణలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు ఐఎఫ్ఎస్, జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి, రెవెన్యూఅదనపు కలెక్టర్ మోహన్ రావు,కలిసి స్వాగతం పలికారు.జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్?? రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు , కలిసి స్థానిక సంస్థల్లో బి.సి రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి బహిరంగ చర్చను ఏర్పాటు చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, బీసీ కమిషన్, బీసీ సంఘాల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణ లో బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు బిసి సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం గుడిలో లింగం తవ్వకాలు

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని మదంపల్లి గ్రామంలో గల హనుమాన్ దేవాలయం ప్రక్కన శివలింగం ఇద్దరు వ్యక్తులు తవ్వకాలు జరిపినట్లు సోమవారం రాజాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుడిలో సిగరెట్ తాగటం మందు బాటిల్లతో తవ్వకాలు జరిపినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సూరారం మాజీ సర్పంచ్ పులమోని నరసింహులు తెలిపారు. వారిపైనా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మిడ్జిల్ / నవాబ్ పేట / బాలానగర్ : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్ అన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలోని దుద్యాల మండలం లగచర్లలో గిరిజనులను ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుందన్న నేపథ్యంలో వారిని పరామ ర్శించేందుకు సోమవారం వెళ్తున్న మిడ్జిల్ బీఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవార్ ను హౌస్ అరెస్టు చేశారని తెలిపారు. నవాబ్ పేట : మండలంలోని సేవాలాల్, లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులను నవాబ్ పేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.బాలానగర్‌లోని బాలానగర్ మండల చెందిన నేరెళ్లపల్లి మాజీ ఎంపీటీసీ లింగు నాయక్,బోడ జానంపేట బాలు నాయక్, మాజీ బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకట్ నాయక్. బిచ్చు నాయక్ అరెస్టు చేశారు.

ఘనంగా వనగంటి ఈశ్వర్ వర్ధంతి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన ఘనంగా వనగంటి ఈశ్వర్ అనిని సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఆర్. రాంరెడ్డి అన్నారు. వనగంటి ఈశ్వర్ 4వ వర్ధంతిని సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ...వర్గ రాజకీయాలు నడుపుతూ... కార్మిక దృక్పదంతో పనిచేశారని ఆయన గుర్తు చేశారు.అదేవిధంగా అంబలి కేంద్రాలను నడపడానికి చుక్కపల్లి పిచ్చయ్య సైతం సహకారం అందించారన్నారు. సమస్యలను గుర్తించడమే కాదు వాటి పరిష్కారం కోసం సామాజిక స్పృహ కల్గి ఉండాలన్నారు.వినియం విధేయతను పెంచుకొని ప్రజలను సమీకరించడం ద్వారానే కమ్యూనిజం విజయం దాగి ఉందన్నారు.పీడిత ప్రజలను ఏకం చేసి కమ్యూనిజం వైపు నడపడమే ఈశ్వర్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు మాట్లాడుతూ... కరువు భూపోరాటాలు నడిపిన ఉద్యమ కారుడు ఈశ్వర్ అన్నారు. సీపీఎం క్యాడర్ కొల్లాపూర్, అచ్చంపేటతో పాటు ఉమ్మడి జిల్లాలో బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషి అబినందనీయమన్నారు. వనపర్తి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తే.. కుల సమీకరణలను ముందుకు తెచ్చి ఓడించారని గుర్తు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న కార్యాలయం ఆయన చొరవ వల్లనే నిర్మాణం జరిగిందని అనేక మంది పార్టీ కార్యకర్తలు విద్యార్థులు నిర్మాణం కోసం శ్రమదానం చేశారని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాందాస్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పద్మ, కురుమూర్తి, భరత్, ప్రశాంత్, నవతెలంగాణ రీజియన్ మేనేజర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీలోని సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి : ఎస్ఎఫ్ఐ



మహబూబ్ నగర్ : పాలమూరు యూనివర్సిటీలో ఉన్న సమస్యలను తక్షణమే పరి ష్కారం చేయాలని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఎమ్ఎస్ శ్రీనివాస్‌కి ఎస్ఎఫ్ఐ కమిటీ విజ్ఞప్తి చేశారు. నూతనంగా పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గా నియ మితులైన ప్రొఫెసర్ శ్రీనివాస్‌ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు,ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్.ఎల్ మూర్తి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ,యూనివర్సిటీ కమిటీ కలిసి శుభా కాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉన్న ప్రధాన సమస్యలను వైస్ ఛాన్సలర్ కి వినతి పత్రం ఇచ్చారు. పాలమూరు విశ్వ విద్యాలయంలో పూర్తి స్థాయిలో అకాడమిక్ వాతావరణం నెలకొల్పాలని ప్రధా నంగా యూనివర్సిటీలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్, కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, నంద్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనాథ్, యూనివర్సిటీ నాయకులు అంజి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

పుట్ట ఆంజనేయులుకు అభినందనలు



నవతెలంగాణ-వనపర్తి

సీపీఎం జిల్లా కార్యాదర్శిగా ఎన్నికైన పుట్ట ఆంజనేయులును కావలి కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 40 సంవత్సరాలకు పైగా కార్మికుల శ్రేయస్సు కోసం, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశానన్నారు. నా జీవితం పార్టీకి అంకితమన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, డీవై ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి గోపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు : ఎస్పీ గిరిధర్



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్సై, సీఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల పరిష్కారానికి సూచనలు చేసినట్లు తెలిపారు. భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 6, పరస్పర గొడవల కు సంబంధించి ఒక్క ఫిర్యాదు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

'వనగంటి' ఆశయాలను కొనసాగించాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు


వనగంటి స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

వనగంటి ఈశ్వర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వర ఆచారి అధ్యక్షతన సోమవారం వనగంటి ఈశ్వర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు వనగంటి నాగేశ్వర్ హాజరై అంబేద్కర్ చౌక్‌లో ఉన్న వనగంటి ఈశ్వర్ స్మారక స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈశ్వర్ విద్యార్థి దశ నుండి చివరి వరకు కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేశారన్నారు. దాదాపు 25 సంవత్సరాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా పనిచేసి పేదల కొరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అదేవిధంగా ఎన్నో భూ పోరాటాలు, కార్మిక వర్గాల పక్షాన ఉండి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పార్టీ ఎదుగుదల కోసం చదువురాని కార్యకర్తలకు రాత్రి బడిలు నిర్వహించి కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ పార్టీకి నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ ఈశ్వర్ అన్నారు. ఇలాంటి వ్యక్తి ఆశయాల కొరకు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.డి.బాల్ రెడ్డి, మండ్లరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆది, టౌన్ కమిటీ సభ్యులు జి. బాలస్వామి, గంధం మదన్, గంధం గట్టయ్య, ఎల్.బీసన్న, అడ్వకేట్ ఆంజనేయులు, ఉమా, సాయిలీల, రాబర్ట్, పుల్లయ్య, మన్యం, డి.బాలరాజు, చిలుక బాలస్వామి, జి.స్వామి, ఎం.మన్యం తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

గ్రామ పంచాయతీ వర్కర్లకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏవో భాను ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు, నాలుగు నెలల జీతాలు బకాయి ఉన్నాయని, పండుగకు కూడా జీతాలు రాలేదన్నారు. తక్షణమే జీతాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, బట్టలు సబ్బులు, నూనెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించాలని, వారాంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, నాయకులు నందిమల్ల రాములు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, శీను, దాసు, రామచంద్రయ్య, గంగా, నరసింహ, భద్రయ్య, జమ్ములు, సుగ్రీవుడు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా


ధర్నా నిర్వ హిస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐదో తేదీ లోపు ఇవ్వాల్సిన వేతనాలు ప్రతినెల 25, 30వ తేదీవరకు కూడా ఇవ్వడం లేదన్నారు. వాటర్ వర్కర్స్ కు ఒకసారి శానిటేషన్ వర్కర్స్‌ను విభజించి పాలిస్తూ వేతనాలు వేరువేరు సమయంలో ఇస్తు ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్, చైర్మన్ తో మాట్లాడినట్లు తెలిపారు. 20వ తేదీ వరకు వేతనాలు చెల్లిస్తామని వారు హామీ ఇచ్చారని 20వ తేదీ వరకు పూర్తి వేతనాలు ఇవ్వకుంటే 21వ తేదీన ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ నాయకులు గడ్డం కురుమయ్య, బాలు, లాలు,గోపాల్,యాదగిరి, కురుమూర్తి, వెంకటమ్మ, రాణి, జయమ్మ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు జిల్లా అధికారిని తొలగించండి



నవతెలంగాణ- వనపర్తి

వక్ఫ్ బోర్డు ఆస్తులకు పరిరక్షించుకొలేని పాలమూరు ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా ఉన్న వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సిరాజ్‌దీన్‌ను వెంటనే విధులనుంచి తొలగించాలంటూ తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్‌పాష సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కొత్తకోట మండలంలోని నాటవెల్లి గ్రామం, వనపర్తి టౌన్‌కు చెం దిన కొన్ని ఆస్తులను కబ్జాకు గురవుతున్న ఆయన చూసి చూడనట్లు ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇంచార్జి గా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సిరాజ్ దీన్ బోర్డు ఆస్తులు పరిరక్షించటం లేదన్నారు. ఆయనను విధులనుంచి తక్షణమే తొలగించి కొత్త అధికారిని నియమించాలని కోరారు.

ముమ్మరంగా.. కోతలు..

• గతేడాది కంటే పెరిగిన వరి సాగు, దిగుబడి
• ధాన్యం ఆర బెట్టేందుకు కల్లాలు లేక నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలింపు
• పెరిగిన హార్వెస్టర్లు, ట్రాక్టర్ల కిరాయి • రైతులపై భారం





నవతెలంగాణ- వీపనగండ్ల

మండలంలో ఖరీఫ్ సీజన్ వరి కోతలు ముమ్మరమయ్యాయి. మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల, పుల్గర్‌చర్ల, బొల్లారం తదితర గ్రామాల్లో హార్వెస్టర్లతో వరిపంట కోస్తుండగా మరి కొందరు ధాన్యం ఆర బెట్టడంలో నిమగ్నయయ్యారు. మండల వ్యాప్తంగా సన్న రకాలు 12,283 ఎకరాలు, లావు రకాలు 2461 ఎకరాల్లో రైతులు సాగు చేశారని, ఈసారి ఖరీఫ్ సీజన్లో 38వేల 826 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అధికారుల అంచనా కన్నా ఎక్కువ సాగు చేశారని, దిగుబడి కూడా పెరిగే అవకాశం ఉందని రైతు సంఘం నాయకులు పేర్కొంటున్నారు. కాగా నిర్దేశిత తేమశాతం వచ్చిన వడ్లకు రూ.2,320 మద్దతు ధర చెల్లిస్తు న్నామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనికి తోడు ఈసారి సన్న రకాలకు క్వింటాకు రూ.500 బోనస్ కూడా ప్రకటించిన విషయం విధితమే.

రైతులపై భారం

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు వరి కోతలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తడి ఆరని పొలాలలో చైన్, ఫోర్ వీలర్ యంత్రాలతో కోయాల్సి వస్తుండడంతో వాటికి సాధారణ యంత్రాల కంటే అధికంగా అద్దె చెల్లించాల్సి వస్తుందంటున్నారు. గంటకు సాధారణ యంత్రాలకు రూ.2వేలకు పైగా ఉండగా ఫోర్‌వీల్, చైన్ హార్వెస్టర్లకు రూ.2,800 పైగా డిమాండ్ చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. కల్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేందుకు ఒక్కో ట్రిప్పుకు ట్రాక్టర్‌కు రూ.వేయి నుంచి రూ.1,500 వరకు అద్దె తీసుకుంటున్నారని దీంతో అధిక భారం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆరబెట్టేందుకు ఇబ్బందులు

వరి ధాన్యం తేమశాతం ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు తేవాలని అధికారులు సూచిస్తుండడంతో ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయమంతా ఎండలో పోస్తూ సాయంత్రం కాగానే మళ్లీ ఒక చోటికి చేర్చి రాసిగా పోసి కవర్లను కప్పుతున్నారు. మరికొందరు ఆరబెట్టేందుకు కల్లాలు లేక నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తూ అక్కడ ఆరబెట్టేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘాల నాయకులు తెలిపారు. కొందరు రైతులు ఈ ఇబ్బందులు తట్టుకోలేక పొలం వద్దే వ్యాపారులకు విక్రయిస్తుండగా మరి కొందరు నేరుగా రైస్‌మిల్లులకు తరలిస్తుండడంతో వారు ఇదే అదునుగా తక్కువ ధర చెల్లిస్తూ రైతులను నిండా ముంచుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మండలంలో 14 గ్రామ గ్రామపంచాయతీలకు గాను గోవర్ధనగిరి, గోపాల్ దిన్నే, వీపనగండ్ల, సంగినేనిపల్లి, పుల్గర్ చర్ల కల్వరాల బొల్లారం గ్రామాలలో మండల మహిళా ఐకెపి ఆధ్వర్యంలో వరి కేంద్రాలను ప్రారంభం చేశారు. అదే విధంగా పానగల్ సింగిల్ విండో సొసైటీ పరిధిలో ఉన్న పుల్గర్‌చర్ల, గోపాల్దిన్నె గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

తరుగు తీయొద్దు

యాసంగి ధాన్యం కొనుగోలులో ఐకెపి నిర్వాహకులు, అధికారులు, మిల్లర్లు తరుగు పేరుతో కోతలు పెడుతూ నష్టం కల్గించారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో కోతలు లేకుండా చర్యలు తీసు కోవాలని రైతులు కోరుతున్నారు. కాగా ఇటీవల గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ధాన్యం కొనుగోళ్ల పారదర్శకంగా చేయాలని, 41 కేజీల కంటే ఎక్కువ తూకం చేయరాదని జిల్లా ఉన్నతాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

• రీజినల్ కో ఆర్డినేటర్ రామ్‌నరేష్ యాదవ్
• పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సురభి, ఎస్పీ గిరిధర్



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లాలో ఆది, సోమవారాల్లో జరిగిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పేపర్ 1 పరీక్ష కు మొత్తం 8,312 మంది అభ్యర్థులకు గాను 4,612 మంది హాజరయ్యారన్నారు. 3,700 మంది గైర్హాజరు కాగా పేపర్ 2 పరీక్షకు 3,701 మంది గైర్హాజ రు అయినట్లు తెలిపారు. పేపర్ 3 పరీక్ష కోసం మొత్తం 8,312 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4565 మంది హాజరయ్యారని తెలిపారు.



కలెక్టర్ పరిశీలన

జిల్లా కేంద్రంలో అనూస్ హై స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్, నర్సిం గాయపల్లిలోని డిగ్రీ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సురభి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సం దర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

పటిష్ట బందోబస్తు

పరీక్ష కేంద్రాలవద్ద పటిష్ఠమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గిరిధర్ తెలిపారు. ఆయన జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా పరీక్షలు ముగిశాయన్నారు. ఎలాంటి అవాంచీయ ఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగడానికి కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ని ఆయన అభినందించారు. ఎస్పీ వెంట డీఎస్పీ, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, వనపర్తి సీఐ, క్రిష్ణతదితరులు ఉన్నారు.

పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టడానికేనా.?

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ -వనపర్తి

బీమా నుండి ఏడు టీఎంసీ నీళ్లను తరలించి పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టడానికేనా కొడంగల్ ఫార్మా సిటీ ఏర్పాటు అని, ఫార్మాసిటీ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 14 వేల ఎకరాలను సేకరించిందని, వద్దన్న చోట ఫార్మాసిటీ కొడంగల్‌లో పెట్టడం ఏంటని మాజీ వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లగచర్ల భూసేకరణ, నీటి తరలింపు, సీఎం వరంగల్ పర్యటన, తెలంగాణలో పండుతున్న పంటల పై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనలపై సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు బిడ్డ ను అని చెప్పుకుంటూ ప్రాజెక్ట్‌ను పదకొండు నెలలు పడుకోబెట్టిన సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కొడంగల్ ఫార్మా సిటీకి బీమా నుండి ఏడు టీఎంసీ నీళ్లను తరలించడానికి ప్రభుత్వం ప్రత్తిపాదనలు సిద్ధం చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చర్ల దగ్గర ఫార్మా సిటీ కోసం పద్నాలుగు వేల ఎకరాలు సేకరించిందన్నారు. ఈ ఫార్మా సిటీకి గోదావరి నీళ్లను తరలించాలని ప్రతిపాదించామన్నారు. అది పక్కన పెట్టి కొడంగల్ లో వద్దన్న చోట ఫార్మా సిటీ పెడతాం అంటున్నారని విమర్శించారు. పాలమూరు కు కొత్తగా అదనంగా నీళ్లు ఇచ్చే పని చేయకుండా, ఉన్న నీళ్లకు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏడాది కాలంగా ఒక్క టీఎంసీ ఇచ్చే పనులు చేపట్టలేదని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది ఒక అరవై శాతం నీళ్లు ఇచ్చే అవకాశం ఉండేదన్నారు. కాళేశ్వరం నీళ్ళే రాలేదు అని ఎగతాళి చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకపోతే హల్దీవాగు, రిజర్వాయిర్ లకు నీళ్లు ఎట్లా వచ్చాయని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్ట్ లు నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని బీఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. వాటితో పాటు పాలమూరు - రంగారెడ్డి లాంటి కొత్త ప్రాజెక్ట్‌లను ప్రభుత్వం చేపట్టి 90 శాతం పూర్తి చేసిందన్నారు. భారీ వాగుల మీద 1000 పైగా చెక్ డ్యామ్ లు నిర్మించామన్నారు. ఎండాకాలం లో కూడా చెక్ డ్యామ్ లు అలుగు పారుతున్నాయన్నారు. వాటి వల్లే ఇవాల తెలంగాణ లో పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన ఏ ఒక్క అంశం కాంగ్రెస్ పార్టీ చేయలేదన్నారు. కాళోజి కాలక్షేత్రం ప్రారంభోత్సవంకి సీఎం రేవంత్ పోతున్నాడని కాళోజి పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. వరంగల్ నుండే రైతుల తిరుగుబాటు ప్రారంభమవుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తి గా ఉన్నారన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: డీసీసీబీ చైర్మన్

నవతెలంగాణ- వీపనగండ్ల

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్‌చర్ల, గోపాల్దిన్నె గ్రామాల్లో పానగల్ సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో, చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం, అమ్మా యిపల్లి గ్రామాల్లో కొప్పునూర్ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే సన్న రకాలకు రూ.500 బోనస్ ఇస్తున్నారన్నారు. నల్లగొండ, మెదక్, ఖమ్మం జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో రూ.500 బోనస్ జమ అయ్యిందన్నారు. అయినా ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. మిల్లర్లు ధాన్యం సేకరించకపోయినా ప్రభుత్వమే ధాన్యం సేకరించి ప్రభుత్వ గోదాముల్లో నిలువ చేయడం జరు గుతుందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుం దన్నారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఇంతకుముందు ఆయ నను గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ ఎల్లస్వామి, సీఈవో భాస్కర్ గౌడ్, కొప్పునూర్ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామ చంద్రారెడ్డి మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, జంగ బిచుపల్లి యాదవ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: మండలంలోని శాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆంజనేయులుతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాలచంద్ర రెడ్డి, కృష్ణయ్య సందీప్ రెడ్డి, మరాఠి మన్యం, పగడాల కృష్ణ,సంధ ఈశ్వర్, జక్కుల శీను,గొల్ల రామకృష్ణ, కడుకుంట్ల శ్రావణ్ కుమార్, బలరాం,గువ్వలగోపి, మహాదేవు నాయుడు, కుమ్మరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌ను నియోగంలోకి తేవాలి

• అఖిలపక్ష ఐక్యవేదిక

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ సమీపంలో ఉన్న పాత బస్టాండ్‌ను త్వరగా వినియోగంలోకి తెచ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వపరంగా పాత బస్టాండ్ ను పునరుద్ధరిస్తామని చేసిన ప్రకటన నేపథ్యంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సోమవారం పాత బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతబస్టాండ్ వినియోగంలోకి తేవడం తో అక్కడున్న పూల వ్యాపారులు, చిరు వ్యాపారులను ఆదుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్‌కు ఐక్య వేదిక విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. 50 సంవత్సరాలు వనపర్తి చుట్టుపక్కల తాలూకాలో గ్రామాల ప్రజలకు సేవలందించిన పాత బస్టాండ్‌ను కొందరు తమ సొంత ప్ర యోజనాల కోసం ఆక్రమిం చడంతో ప్రజ లకు అందుబాటులోకి తేవాలని తాము పోరాటం చేస్తున్నామన్నారు. దానికి స్పందించిన పాలకులు పాత బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడు గంధం భరత్, నాయకులు బొడ్డుపల్లి సతీష్ శివకుమార్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో సోమవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ మొలకలపల్లి మద్దిలేటి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి కురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బిజ్జా వెంకటేష్, కోశాధికారిగా దాసరి వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ మాలల సింహగర్జన సభను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు దాసరి విజయ్‌కుమార్, వెంకటేష్, కురుమూర్తి సుధాకర్, శారదమ్మ సువర్ణ, మనమ్మ, విద్య నీలమ్మ ,విద్య బాలమ్మ, శంకరమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



నవతెలంగాణ -మదనపురం

మదనపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి మాజీ లిఫ్ట్ చైర్మన్ గొల్ల లక్ష్మన్న, కురుమూర్తి నెల్విడి గ్రామ బడుగుల రాములు ప్రమాదవ శాత్తు గాయపడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించారు. చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్న ఆల బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, మాజీ సర్పంచ్ శివశంకర్, మదనాపురం పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,నాయకులు అనిమోని మాసన్న యాదవ్, మనోజ్ కుమార్, ప్రవీణ్ చారి, రాము తదితరులు ఉన్నారు.

జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మండలంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల రాఘవేంద్ర కార్యకర్తలను కోరారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం కాంగ్రెస్ శ్రేణులందరూ హాజరై మదనా పురంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | నవంబర్ 19. 2024 | www.navatelangana.com

మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుపు తథ్యం.

- ఎక్సైజ్ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. సోమ వారం మహా రాష్ట్రలోని నైగాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్ద తుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన వెంబడి పెద్ద కొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, మండల మాజీ ప్రజాప్రతినిధులు, ఉన్నారు.

కల్వకుర్తి డిపోలో బస్సుల సంఖ్య పెంచాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కల్వకుర్తి



ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల సంఖ్య పెంచి పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనయులు డిమాండ్ చేశారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో నెలకొన్న పరిస్థితులను సోమవారం వారు పరిశీలించారు. ప్రయాణికులకు సరిపోను బస్సులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేసి స్టాప్ ను పెంచాలని పనిభారం తగ్గించాలని గత రెండు నెలల క్రితం బస్టాండ్ ఆవరణలో నిరసన ధర్నా చేయడం జరిగిందని అదేవిధంగా ఏ బస్సు చూసిన విపరీతమైన రద్దీ ఉండటం వల్ల ప్రయాణికులు సీట్లు దొరికే పరిస్థితి లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

క్రీడల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో జరగనున్న 10 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ క్రీడలకు సంబంధించిన గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు.అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ నుంచి 1100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని పురుషులకు, మహిళలకు 10 కిలోమీటర్ల విభాగం, 20 సంవత్సరాల కు బాల 8, బాలికలకు 6 కిలోమీటర్ల విభాగంలో క్రీడలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ రామ్ రెడ్డి,రవి, సతీష్ కాటిక రామస్వామి, పాలెపు కొండలు, కాంగ్రెస్ నాయకులు అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పోలే అంజయ్య ఫిజికల్ డైరెక్టర్ ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులందజేత

నవ తెలంగాణ వెల్దండ



మండల పరిధిలోని రాచూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా టీచ్ ఫర్ చేంజ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డాన్స్,సింగింగ్, గేమ్స్ పోటీలు నిర్వహించారు.సోమవారం విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంవెంకట్ రెడ్డి ,ఉపాధ్యా యులు రవీందర్, రామకృష్ణ శ్రీహిందూ ఇంజనీరింగ్ లెక్చరర్ పద్మ పాల్గొన్నారు .

రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని పెద్ద కార్పాము లలోని సోమవారం రైతు వేదికలో వ్యవ సాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ప్యారా లీగల్ వాలంటీర్ ఎం శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్టచట్ట ప్రకారం భూగర్భ జల అధికారులతో, తహసీల్దార్ తో పర్మిషన్ తీసుకున్న తర్వాతనే వ్యవ సాయ పొలంలో బోరు బావులు వేయాలన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితేశిక్షతప్పదు : ఎస్ఐ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మద్యం సేవించి వాహనాలు నడిపే శిక్ష తప్పదని ఎస్సై సతీష్ కుమార్ అన్నారు.ఈనెల 3న మండల పరిధిలోని నాయనోనిపల్లి మైసమ్మ దేవతను దర్శించుకుని మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీస్ తనకి చేస్తుండగా పెద్దపల్లి గ్రామానికి చెందిన తలాడి ఈశ్వర్ అనే డ్రైవర్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడ్డాడని తెలిపారు.అతనిపై కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్సై తెలిపారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తి ఈశ్వరుని కోర్టు కానిస్టేబుల్ రాములు కొల్లాపూర్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి జోష్న గుంటి ఒకరోజు కోర్టు ప్రాంగణం శుభ్రం చేయించే శిక్ష విధించారని ఈశ్వర్ కోర్టు ప్రాంగణాన్ని శుభ్రం చేశాడని ఆయన తెలిపారు.

పశువుల గణనలెక్కింపు వివరాలు నమోదు చేసుకోవాలి: డాక్టర్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ- తాడూర్

తడూర్ మండలంలో పశుగణన లెక్కింపు భారత్ పశుదాన్ యాప్ లో రైతుల పశుసంపద వివరాలు నమోదు చేసుకోవాలని డా ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలం కేంద్రం లోని పశువుల గణన లెక్కిపు ప్రక్రియ ప్రారంభం ప్రారంభిచారు.కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లక్ష్మి రమేష్ జనాయ్య సల్మా రైతులు తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి.

- కాంగ్రెస్ సేవాదళ్ అసెంబ్లీ అధ్యక్షులు దేశపోగు జగదీశ్వర్

నవతెలంగాణ- అచ్చంపేట



ఈనెల 20వ తేదీన గాంధీభవన్లో జరిగే కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ అసెంబ్లీ అధ్యక్షులు దేశపోగు జగదీశ్వర్ సోమవారం ఒక పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. అచ్చంపేట అన్ని మండలాల సేవాదళ్ అధ్యక్షులు కార్యదర్శులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యుల అన్ని మండలాల సేవాదళ్ కార్యకర్తలు నాయకులు విధిగా దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుసేవాదళ్ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సూచన, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ , సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ముఖ్య అతిథులుగా అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ వస్తున్నారని ఆయన తెలిపారు. అచ్చంపేట తాలూకా నుండి పెద్ద ఎత్తున సేవా కార్యకర్తలు దశాబ్ది ఉత్సవాలకు గాంధీభవనకు రావాలని పిలుపునిచ్చారు.

సగర సంగం మండల టౌన్ ప్రధాన కార్యదర్శిగా ఎం. రఘుసాగర్

నవతెలంగాణ-తెలకపల్లి



మండల సగర సంగం టౌన్ ప్రధాన కార్యదర్శిగా రఘు సాగర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు గట్టు శీను ఆధ్వర్యంలో సోమవారం సగర సంగం మండల టౌన్ కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంగిశెట్టి శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా మాదంశెట్టి రఘు సాగర్, కోశాధికారిగా వేణులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సాగర్, రాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ అతినారపు విజయలక్ష్మి, కొమ్ము శీను, చంద్ర నారాయణ, వావిలాల లక్ష్మయ్య అతినారపు వెంకటేష్, తిరుపతయ్య, అతినారపు బంగా రయ్య దేశెట్టి సత్యం,గుంటి తిరుపతయ్య,నేరడి భగవంతు, సత్యనారాయణ, అతినారపు మురళి, అతినారపు బుచ్చన్న, గుంటి తిరుపతయ్య, అతినారపు శంకర్, రాము,గడ్డపార బీంసాగర్,మాదంశెట్టి చంద్రయ్య, అతినారపు యాదయ్య, చీర్ల వెంకటేష్,చీర్ల రాముడు అతినరపు జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రజావాణి కి 39 దరఖాస్తులు

- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

నవ తెలంగాణ కందనూలు

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మాట్లాడుతూ. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన మంది 39, దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణిలో: సోమవారం ప్రజావాణి 09 కార్యక్రమంలో జిల్లాలోని



పలు ప్రాంతాల నుండి 09 ఫిర్యాదు దారులు వచ్చారు, ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

నవతెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లాలో చదువుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 20 నెలల బకాయిలను వెంటనే విడుదల చేయాలని చదువుకు ఆటంకం లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ జెసి కి గిరిజన సంఘం కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా , తెలంగాణ గిరిజన సంఘం,ఎస్ఎఫ్ఐ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శులు మూడవథ్ శంకర్ నాయక్, తారా సింగ్, అంతటికాశన్న .మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళిత పిల్లలు,6 వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల పట్ల తీవ్రవివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా చెల్లించకపోవడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి తక్షణం స్పంది బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీలు హెచ్చరించాయి. కార్యక్రమ ంలో సుల్తాన్ ,అశోక్, భాస్కర్ తదితరులు ఉన్నారు

మిషన్ ఇంద్రధనస్సు సర్వేకు మెటీరియల్ ఖర్చులు పారితోషకం చెల్లించాలి

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం చెల్లించవలసిన అదనపు సర్వేలకు డబ్బులు వెంటనే చెల్లించాలని మిషన్ ఇంద్రధనస్సు సర్వేకు మెటీరియల్ ఖర్చులు చెల్లించాలని జిల్లా వైద్య అధికారి స్వరాజ్య లక్ష్మి కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కళవతి మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో అనేక సర్వేలు నిర్వహించిన ఆశ వర్కర్లు ప్రభుత్వ మాత్రం డబ్బులు చెల్లించలేదని ఆమె అన్నారు. కంటి వెలుగు లెప్రసి సర్వే పల్స్ పోలియో టీబీ సర్వే నిర్వహించిన ఆ సర్వేలకు ఒక రూపాయి కూడా డబ్బులు చెల్లించలేదని ఆమె అన్నారు. ప్రధానంగా పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని రంగాల ఉద్యోగులతో పాటు ఆశ వర్కర్లు కూడా ఎలక్షన్ డ్యూటీ విధులు నిర్వహిస్తే ఒక్క రూపాయి కూడా డబ్బులు చెల్లించలేదని ఆమె అన్నారు. అధికారులు మాత్రం అకౌంట్ నెంబర్లు తీసుకొని మీ అకౌంట్ లో డబ్బులు వేస్తామని చెప్పడం అవి వేయకపోవడం మరి వచ్చిన డబ్బులు ఎటు వైపు వెళ్ళాయో అధికారులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పుడేమో మళ్ళీ మిషన్ ఇంద్రధనస్సు సర్వే పేరుతో జిరాక్స్ కాపీలకు డబ్బులు మీరే పెట్టుకోవాలని చాక్ పీస్ లకు కూడా డబ్బులు మీరే పెట్టుకోవాలని అధికారులు చెప్పడం సరి యైన నిర్ణయం కాదన్నారు. ఇప్పటికైనా అధి .కారులు మిషన్ ఇంద్రధనస్సు సర్వేకు జిరాక్స్ కాపీ లకు డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని ఆ సర్వేకు అదనపు పారితోషకం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటి యు జిల్లా ప్రధాన కార్య దర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్య దర్శి పొదిల రామయ్య, ఆశా వర్కర్ల మంగమ్మ, రాధా,యాదమ్మ,రాజేశ్వరి,రాణి పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి : కేవీపీఎస్

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న

నవతెలంగాణ- తాడూర్



తాడూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాల యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటి యు ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లిం చాలని డిప్యూటీ తహసీల్దార్ వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ తాడూరు మండలంలోని వివిధ గ్రామాలలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం ఇవ్వక పోవడంతో కార్మికులు విద్యార్థులకు భోజనాలు పెట్టడానికి చాలా ఇబ్బందులు అవస్థలు పడుతు న్నారని పెంచిన 3000 రూపాయలు ఇవ్వాలని దీని వెంటనే పెండింగ్లో ఉన్న సంవత్సరం బిల్లులు చెల్లించాలని కూరగాయలు గుడ్లు, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఐడెంటి కార్డులు ఈఎస్ఐపిఎఫ్ వంటివి కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వం నిత్యవసర ధరల అనుగుణంగా రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవ సర ధరలు పెరగడంతో విద్యార్థులకు భోజనాలు పెట్టడానికి ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందల ఆఫీస్ ముందల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మికులు గౌరమ్మ మంగమ్మ ,రాములు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

ముక్కుడిగుండంకి రోడ్డు నిర్మాణం చేపట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



ముక్కిడిగుండం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలి- ప్రజల ప్రాణాలు కాపాడాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ కార్యా యంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ కేంద్రం నుండి నల్లమల్ల అటవీ ప్రాంతానికి అనుకొని ఉన్న ముక్కిడిగుండం గ్రామానికి చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కుడికిల్ల నుండి పెద్దవాగు వరకు గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలన్నారు. కుడికిల్ల నుండి నార్లాపూర్, ముక్కిడిగుండం పెద్ద వాగు వరకు పూర్తిగా రోడ్డు సౌకర్యం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న కుడికిల్ల, నార్లాపురం మధ్యలో కాలువలు ఉండటం, టిప్పర్లు నడిచే వివిధ రోడ్ల మధ్య ఎటువైపు వెళ్ళాలో తెలియక, దారి లేక ప్రజల తీవ్ర ఇక్కట్లకు గురవు తున్నారని గుర్తుచేశారు.గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, విద్యార్థులు రవాణా సౌకర్యం లేక, ఆటోలు, సొంత వాహనాల్లో ప్రయాణించలేక ఇబ్బందులకు గురవు తున్నారు. అటు ఎల్లూరు మీదుగా దారి లేక, ఇటూ కుడికిల్ల మీదుగా ముక్కిడిగుండానికి రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల ఎలా ప్రయాణించాలో అర్థం కావడం లేదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు వెంటనే స్పందించి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రోడ్డు సౌకర్యాన్ని కల్పించక పోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపడ తామని హెచ్చరి ంచారు.కార్యక్రమంలో గ్రామస్తులు బొందలపల్లి పర్వతాలు, రాముడు, కే సేవ్య నాయక్ ,తూల బాలయ్య, తూల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి

-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్

నవతెలంగాణ -కందనూలు

కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్ అన్నారు. పేద,మధ్యతరగతి వర్గాలైన ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90శాతం పైన పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ ఈ బీసీ ప్రజలు ఉన్నారన్నారు." దాదాపు ఒక కోటి కుటుంబాలున్నాయన్నారు. వీళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్యా,వైద్యం,ఉపాధి, భూమి,ఇల్లు ఈ 5 సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలన్నారు.అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ ఐదు పథకాలకు పూలే, అంబేద్కర్,సాహు



మహారాజ్, కాన్షిరాంల పేర్లు పెట్టి ప్రభుత్వం పగడ్బందీగా అమలుచేసి రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజలుగా బ్రతుకుతున్న ప్రజల జీవితాలలో సామాజిక, సాంస్కృతిక,ఆర్థిక మార్పుని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్,రాజేష్,సైదులు, మండలాల నాయకులు ఆంజనేయులు, శ్రీనాథ్,మహేష్,కురుమూర్తి,శివ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం..

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా స్త్రీలకు వడ్డీ లేని రుణాలు అందించనుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు శ్రీనిధి ద్వారా వెల్దండ , రాచూర్ గ్రమైక్య మహిళా సంఘ సభ్యులకు మధుర్ కోడి పిల్లల బ్రిడ్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పర్యావరణ బోర్డు సభ్యులు బాలాజి సింగ్ చేతులమీదుగా మీదిగా అందజేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానంగా మహిళా సంఘాల ద్వారా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేకుండా రుణ సౌకర్యం కల్పించడం , పావలా వడ్డీతో రుణాలు అందించి వారిని అనేక రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేస్తుందన్నారు. శ్రీనిధి బ్యాంకు లోన్ సిబిఎఫ్ ద్వారా వీరికి రూ. 291000 నిధులతో కోడి పిల్లలను అందించి వారి అధిక ప్రగతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుధాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భారతమ్మ , కార్యదర్శి బంగారమ్మ, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,నాయకులు పర్వత్‌రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం :ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముం దుకు సాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు. అన్నారు. కల్వకుర్తిమండలంలో ని మార్చాల తదితర గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్ర భుత్వం రైతులను తేమ.ఇతర కారణాలతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అలా చేయకుండా రైతుల సంక్షేమం కోసం అధికారులు.ధాన్యం కొనుగోదారులు కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంవత్సరం సన్న ధాన్యానికి 5 వందలు ప్రతి కింటాకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతులు దళారుల మాటలు నమ్మితే మోసం జరుగుతుందని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు. వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎలాంటి మోసాలకు తావు లేకుండా పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ - కందనూలు



తెలంగాణ రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలోనాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి, ఉమ్మడి పాల మూరు జిల్లా అధ్యక్షులుజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాళ్ళ నిరం జన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి అతనికి అడ్వాన్సు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పలు బీసీ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. . ముఖ్యంగా బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎలక్షన్ల యందు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎలక్షన్లు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.గత పది సంవత్సరాలుగా బీసీ కులవృత్తుల వారికి వివక్షత చూపుతూ వచ్చిన ప్రభుత్వానికి చరమ గీతం పాడి ప్రస్తుత ప్రభుత్వంలో నైనా వ్యక్తిగత కార్పొరేషన్ లు కులవృత్తుల వారిగా రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టడం చాలా ఆదర్శ దాయకం దీనివలన బీసీ కులాల స్థితిగతుల పైన పూర్తిగా వివరించే గలిగే పరిస్థితి ఏర్పడుతుంది. బీసీ కులగనన ప్రకారం బీసీలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి ఆదరణ పెంపొందించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ కి వినతి పత్రం అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి పై డిమాండ్లు అమలు చేయాలని ప్రత్యేకంగా కోరినారు.

ప్రభుత్వాలు మారిన కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టడం లేదు

నవతెలంగాణ - వంగూరు



వంగూరు మండల కేంద్రంలోని వెలుమలపల్లి గ్రామానికి వెళ్లే దారి గత ప్రభుత్వంలో బీటీ రోడ్డుగా మార్చడం చాలా సంతోషకరం కానీ కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టకుండా ఉండడంతో ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో జరిగాయని వెలుమలపల్లి గ్రామస్తులు, అక్కడ ఉన్న ఎంతోమంది పొలాల రైతులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి కూడా 10 నెలలు దాటినప్పటికీ దృష్టి పెట్టడం లేదని ఇరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు దృష్టి పెట్టి వెంటనే కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.


మంత్రి జూపల్లి తోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



మంత్రి జూపల్లి తోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ అన్నారు.కొల్లాపూర్ పట్టణం పరిధిలో గల13వ వార్డులో రోడ్డుకు ఎత్తుగా ఉన్న మిషన్ భగీరథ మ్యాన్ హోల్స్‌ని మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా మేకల శిరీష కిరణ్ యాదవ్ మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణ పరిధిలో గల 13 వ వార్డులో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గర ప్రధాన రహదారి కూడలిలో, వార్డులో ఇతర వీధులలో మిషన్ భగీరథ మ్యాన్ హోల్స్ రోడ్డు కంటే ఎత్తుగా ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కాబట్టి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో మరియు రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్మోహన్ రావు ఆదేశానుసారం ఈ మరమ్మతులు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈనెల 27 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నడంతో అంతకంటే ముందే ఈ మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు చేయించి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలకు ప్రభుత్వం నిర్ణయం : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ఈ నెల 20 న నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఏడాదిలో అమలైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించి, ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళా బృందాలతో వివిధ కార్యక్రమాలను చేపట్టిందని, ప్రతీ జిల్లాలో వరుస కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్న ప్రభుత్వం ఈ నెల 17 నుంచి డిసెంబర్ 7 వరకు వివిధ జిల్లాల్లో కళాబృందాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రచారం చేయనున్నారని తెలిపారు. ఇందుకుగాను సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య ఆధ్వర్యం లో పుంజల ఒకటో బృందం, అంతడుపుల నాగరాజు ఆధ్వర్యంలో రెండవ బృందం వివిధ జిల్లాల్లో సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించ నున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మొదటి బృందం రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ లో, రెండవ బృందం సంగా రెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగి పేటలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణపేట జిల్లాలో ఈ నెల 20న నారాయణ పేట లోని అంజనా గార్డెన్ లో ప్రజా పాలన విజయోత్సవాలు, కళాబృందం ప్రదర్శన నిర్వహిస్తారు. ప్రతిష్టాత్మక పథకాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పంట రుణాలమాఫీ, ఉద్యోగాల భర్తీ, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, అలాగే రైతు భరోసా, స్కిల్ యూనివర్సిటీ, ఎస్.హెచ్.జీ మహిళలకు రుణాలు వంటి పథకాలపై దృష్టి పెట్టిందని,ఈ పథకాల ద్వారా పొందుతున్న లబ్దిని ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లేందుకు ఈ విజయోత్సవాలు చేపట్టారని కలెక్టర్ పేర్కొన్నారు. పండుగలా 'ప్రజాపాలన విజయోత్సవాలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మార్గాల్లో భాగంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రజా పాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సాంస్కృ తిక శాఖకు ఆదేశించిందని, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందాలు అన్ని జిల్లాలు తిరగనున్నాయన్నారు. ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన బాధితుల నుండి 5 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. 2 ఫిర్యాదులు కుటుంబ గొడవలకు సంబంధించినవి, 3 భూ తగాదాలకు సంబంధించి ఫిర్యాదులు రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎలాంటి ఆవేశాలకులోను కారదని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు తీసుకువచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని, వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

రు.6,80,460ల విలువజేసే..

గుట్కా పాకెట్లు స్వాధీనం



నవతెలంగాణ - నారాయణపేట

పట్టణంలోని సత్యసాయి కాలనీకి చెందిన పూరి శ్రీధర్ తండ్రి నారాయణ శెట్టి రేకుల షెడ్డులో ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్ల బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే నమ్మదగిన సమాచారం మేరకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను (విమల్, సాగర్) నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 6,80,460 రూపాయలు ఉంటుందని అట్టి గుట్కా సంచులను పోలీస్ స్టేషన్ కు తరలించి పూరి శ్రీధర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఎం.బి. షాలేం చర్చి ఉట్కూర్ వారి ఆధ్వర్యంలో యేసుక్రీస్తు నామ ధ్యాన మహోత్సవాలు, అలాగే గ్రాండ్ సేమీ క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ 10,11,12 తేదీలలో నిర్వహించనున్న మహోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం గ్రామపెద్దల సమక్షంలో విడుదల చేశారు . ఈ సందర్భంగా చర్చి సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులు పీ.పాల్ కిషోర్ పాల్గొని యేసుప్రభు జీవిత సందేశాన్ని ఇస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని మండల, గ్రామ, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొండన్ గోపాల్ , రోషినప్పా, ఉట్కూర్ చర్చి సభ్యులు , చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మెన్ దేవానంద్ ,రాకేష్, అశోక్, ప్రకాష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ - 3 పరీక్షలు

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ - 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 4,024 మంది అభ్యర్థులకుగాను 2,331 మంది హాజరు కాగా, 1693 మంది గైర్హాజరు అయ్యారని, సగటున 58 శాతం హాజరు నమోదయ్యిందని కలెక్టర్ తెలిపారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి : సీఐటీయూ

ఆర్టీసీ డిపో ముందు మంగళవారం జరిగే నిరసనలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, జీ.వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోల ముందు నిరసనలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నారాయణపేట ఆర్టీసీ డిపో ముందు జరుగు నిరసనలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వందశాతం సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్

- సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో వందశాతం సర్వే పూర్తి చేయించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో మలిదఫా సమీక్ష జరిపారు. మండలాల వారీగా ఇప్పటివరకు ఎన్ని నివాసాల సర్వే పూర్తయిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాలలో సర్వే చాలా ఆలస్యంగా కొనసాగుతుందని, సంబంధిత సూపర్ వైజర్లు సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయించేలా చూడాలన్నారు. సర్వే పూర్తయిన తర్వాత వివరాలతో కూడిన సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యాలయాల్లో పెట్టెలలో భద్రపరచాలని సూచించారు. అన్ని ఎంపీడీవో కార్యాలయాలకు కొత్తగా పెట్టెలను పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని వివరాలతో నింపిన ఆ ఫారాల డాటాను కంప్యూటర్లలో ఎంట్రీ చేయడానికి ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఈడీఎం విజయ్‌కి సూచించారు. సర్వే పూర్తయిన మండలాలలో డాటా ఎంట్రీ చేయించాలని సూచించారు. ఈ విషయమై ఈడీఎం స్పందిస్తూ జిల్లాలో వంద శాతం సర్వే పూర్తయిన తర్వాతనే డాటా ఎంట్రీ చేయించాల్సి ఉంటుందని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మన జిల్లాలో సర్వే పూర్తికావడానికి ఇంకా సమయం పడుతుందని, అంతవరకు రెండేసి మండలాల చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి శిక్షణ కేంద్రంలో రెండు మండలా చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో అందుబాటులో ఉన్న ల్యాప్‌ట్యాప్‌లను డాటాఎంట్రీకి వినియో గించుకోవాలని సూచించారు. అంతకుముందు డాటా ఎంట్రీ కోసం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మా రక ప్రభు త్వ



డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బీఈడీ కళాశాల, కోస్గి ఇంజినీరింగ్ కళాశాల ను పరిశీలించే అంశమై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం, డీఆర్డీఓ మొగులప్ప, డీపీఓ కృష్ణ, సీపీఓ యోగానంద్, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

రూ.500ల బోనస్‌పై అనుమానాలొద్దు

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం వరి సన్న రకానికి అదనంగా ఇస్తున్న రూ.500 బోనస్ పై రైతులు ఎలాంటి అనుమానం పెట్టుకోవద్దని, ప్రభుత్వం వరికి ఇస్తున్న బోనస్ డబ్బు ఖాతాలలో జమ చేస్తుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని మల్ రెడ్డిపల్లి, లోకుర్తి గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. మల్ రెడ్డి పల్లి గ్రామ కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్ యంత్రంలో ధాన్యం వేసేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదని అక్కడ సిబ్బంది కలెక్టర్ కు తెలపడంతో ప్యాడీ క్లీనర్ లో వడ్లు వేయించి మరి కలెక్టర్ పరిశీలించారు. అలాగే వరి గింజ పొడవు, వెడల్పు ను మిషన్ ద్వారా ఆమె పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, దొడ్డు రకం వడ్లు రావడం లేదా అని కలెక్టర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, సిబ్బందిని ప్రశ్నించారు.అయితే దామరగిద్ద మండ లంలో ఆర్ఎన్ఆర్ రకం వరి ధాన్యాన్ని పండి ంచడంలో ఇదే గ్రామం టాప్ వరసలో ఉంటుందని వారు కలెక్టర్ కు తెలిపారు. కేంద్రంలో 13 టార్పా లీన్లు, 5,000 గన్నీ బ్యాగులు అందు బాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కలెక్టర్ అదే గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. గ్రామంలో సర్వే ఎంతవరకు వచ్చిందని ఎన్యుమరేటర్‌ను ప్రశ్నించగా మంగళవారం వరకు సర్వే పూర్తవుతుందని, ఇంకా 10 నివాసాలు మిగిలి ఉంటాయని, కానీ ఆయా ఇళ్ల యజమానులు హైదరాబాద్, ముంబాయి నగరాలలో ఉంటున్నారని ఎన్యుమరేటర్ కలెక్టర్ తెలిపారు. చివరగా కలెక్టర్ లోకుర్తి గ్రామ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమశాతాన్ని చూశారు. రైతు వేదికలో రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ధాన్యానికి బోనస్ రు.500 అదనంగా ఇస్తుండడంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. కొందరు రైతులు వరి ధాన్యం బోనస్ డబ్బు జమ అవుతుందా? లేదా ? అని కలెక్టర్‌ను అడగడంతో బోనస్ పై రైతులు ఎలాంటి అనుమానం పెట్టుకోవద్దని, ఖచ్చితంగా బోనస్ డబ్బు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం దేవదాస్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఐకేపీ, సింగిల్ విండో అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఎన్యూమరేటర్లకు..

తలనొప్పిగా మారిన మాదాసి కురువ కులం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో మాదాసి కురువ కులస్తులమని సర్వేలో నమోదు చేయాలని కురువ సామాజిక వర్గం వారు ఎన్యుమారేటర్లపై ఒత్తిడీ తెస్తున్నారని దీంతో తమకు తలనొప్పిగా మారిందని ఎన్యూమరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మాదాసి కురువ కులం నమోదు చేయాలంటే ఆ సర్టిఫికెట్ చూపితేనే నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఎన్యూమరేటర్లకు చెబుతున్నారని, ఈ విషయం కురువ సామాజిక వర్గానికి చెబితే దానిని వారు పట్టించుకోకుండా ఆ సర్వేలో మాదాసి కురువమే ఖచ్చితంగా రాయాలని నమోదు చేసినట్టు మాకు ఫోటో కూడా కావాలని తమను ఇబ్బందులకు గురి చేస్తు ఘర్షణకు దిగుతున్నారని ఎన్యూమారేటర్లు పేర్కొంటున్నారు. మాదాసి కురువ అని నమోదు చేస్తే వారు ఆ సర్టిఫికెట్ ఉండాలి అది చూపండి అని ఎన్యూమరేటర్లు కోరగా తమ దగ్గర లేదు మేము మాదాసి కురువ కులస్తులం అని వారిని దబాయిస్తూ సర్వేలో నమోదు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలా రాస్తే మా ఉద్యోగాలకి ఇబ్బంది కలుగుతుందని ఎంత నచ్చజెప్పినా వారు వినక ఎన్యూమరేటర్లతో వాగ్వాదానికి దిగుతూ వారితో ఘర్షణ పడుతున్న పరిస్థితి నెలకొంది. దీనిపై ఉన్నతా ధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇస్తే సర్వే చేసేందుకు ఇబ్బంది ఉండదని ప్రభుత్వాన్ని ఎన్యూమరేటర్లు కోరుతున్నారు.

పప్పు శనగ విత్తనాల పంపిణీ



నవతెలంగాణ - అలంపూర్

జాతీయ ఆహార భద్రత పథకం 2024-25 కింద పప్పు ధాన్యాల పంటలను ప్రోత్సహించడం కోసం అలంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన 125 మంది రైతులకు మండల వ్యవసాయ అధికారులు సోమవారం పప్పు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ పంట విత్తన రకం ఎన్బిఈజీ 49 మినికిట్స్ ను ప్రదర్శన క్షేత్రం(డేమో)కు ఇవ్వడం పంపిణీ చేయడం జరిగిందని, ఈ రకం పంట కాలం 90-105 రోజులు ఉంటుందని, ఎండు కుళ్ళ, వేరు కుళ్ళ తట్టుకొని సరాసరి దిగుబడి ఎకరానికి 6-8 క్వింటాలు వస్తుందని తెలిపారు. పంట కోసిన తరువాత ఈ రకం దిగుబడి, అంచనాలను పరిశోధన కేంద్రాలకు తెలియజేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలకు రూ . 15వేలు వితరణ



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలకు మాజీ జెడ్పీటీసీ అమరవాయి మురళీధర్ రెడ్డి రూ.15వేలు విరాళం అందజేశారు. పాఠశాలలోని వంటగది, కిటికీలు తదితర మరమ్మతులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని దయానంద విద్య మందిర్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యు మెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని షీ టీమ్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మహిళల భద్రత తమ బాధ్యత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారిం చాలన్నారు. డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందన్నారు. దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకం అని, కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను, ఆడపిల్లలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే నారాయణపేట షీ టీమ్ నెంబర్ 8712670398 నెంబర్‌కు, లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలు,నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు, భరోసా సెంటర్ టీం సభ్యులు దేవి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో..

బీఆర్ఎస్ నాయకులు హన్మంతునాయుడు



నవతెలంగాణ - గట్టు

మండలం తప్పెట్ల , మోరుసు గ్రామంలో హనుమంతు నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట, నూర్ పాషా, నల్లారెడ్డి, తిమ్మప్ప గౌడ్,మాచర్ల లోకేష్,సామేలు,నల్లగట్ల రాముడు, కృష్ణ, రాముడు, రాజు తదితరులు ఉన్నారు.

మండలకేంద్రంలో కనకదాసుల జయంతి



నవ తెలంగాణ - క్రిష్ణా

ఆధునిక కవి, సామాజిక తత్వవేత్త కురుబల ఆరాధ్యుడు భక్తకనకదాసుని 537వ జయంతి వేడుకలను క్రిష్ణా మండల కేంద్రంలో కురుబ సంఘాల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి కు రువ కులస్తులు వేడుకలకు తరలివచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదాసుడు కన్నడ భాషలో అనేక కీర్తనలు వేదలను అభ్యసించి కృష్ణ భక్తులుగా పేరు గడించారని, కురువ కులానికి చెందిన కనకదాసు అప్పట్లో కుల వివక్షతకు

గుర య్యారని ఈ సందర్భంగా తెలిపారు, అందరు కూడా ఆయన మార్గ ంలో ఆయన సిద్ధాంతాల ప్రకారం నడుచుకుంటే మంచి ఆధ్యాత్మిక జీవనం సాగించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తు లకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్మనోల సురేష్, జిల్లా గొర్ల సహకార సంఘం అధ్యక్షులు నాగరాజ్, మండల అధ్యక్షులు మహాలింగప్ప, బాలరాజు, పూజారి రాజు, బర్మానోరు రెడ్డి, సురేష్, సబులు, సబన్న, బీరప్పా, శంకర్, మహాదేవ, దేవప్ప, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల్లో మోసాలు

- రైతులను నిండాముంచుతున్న వ్యాపారులు
- జాడలేని తూనికలు, కొలతల అధికారులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల




నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లా తెల్ల బంగారం గా పిలవబడుతున్న పత్తిసాగు ఈప్రాంతంలో ఏటా వేలాది ఎకరాల్లో సాగవుతోంది. పంట చేతికొచ్చే తరుణంలో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని రైతులను నిండా ముంచేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో ఈ తంతు గత కొన్నేళ్ల నుంచి సాగుతోందని, పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పత్తి కొనుగోలు చేయ దానికి కొందరు ఎలక్ట్రికల్ కాంటాలు, మరికొందరు తక్కెడలతో తూనికల రాళ్లతో కొనుగోలు నిర్వహిస్తున్నారు.తూనికల రాళ్లలో మోసాలకు పాల్పడుతూ అలాగే తాచు లోకూడా అడ్డంగా మోసం చేస్తున్నారు. ఎలక్ట్రికల్ కాంటాలు అయితే రిమోట్ ద్వారా మోసాలకు పాల్ప డుతున్నారని రైతులు పేర్కొం టు న్నారు. వాస్తవానికి ఈ తంతు తెలియకపోవడంతో రైతులను అడ్డంగా మోసాలకు పాల్పడుతూ ఇష్టం వచ్చినకాడికి దోచుకుంటున్న పరిస్థితి నెల కొంది. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నప్పటికీ జిల్లాలో పనిచేస్తున్న తూ నికల కొలతల అధికారులు జాడ లేదు. నెలకు ఒకసారి వస్తు కొందరికి మాత్రమే ఫైన్ విధిస్తూ వెళ్తుంటారు.. కొందరికి ఎలాంటి బిల్లులు ఇవ్వకుండానే అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. దీంతో పత్తి వ్యా పారులకు అధికారులు అంటే లెక్క లేకుండా పోవడంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాటగా తన వ్యాపార కొనసాగిస్తూ రైతులను నిలువునా దోపిడీకి గురిచేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూనికల కొలతల అధికారులు వచ్చినప్పుడు ఎంతో కొంత చేతిలో పెడితే సరి మమ్మల్ని ఏమీ చేయలేరని వ్యాపారస్తుల నమ్మకం. ఇప్ప టికైనా తూనికలకొలతల అధికారులు స్పందించి జరుగుతున్న అక్రమలకు అడ్డుకట్ట వేసి రైతులను కొలతల మోసాల నుంచి కాపాడాలని అయిజ మండల రైతులు కోరుతున్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

గద్వాల్ శాసనసభ్యులు మండల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు .. సోమ వారం మాచర్ల గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని గట్టు మండల సింగల్ విండో ప్రెసిడెంట్ కామ వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల గ్రామ రైతులు సీనియర్ నాయకులు,జీ. నీలకంతం అలీ డాక్టర్ సురేష్ వై శ్రీనివాస్ రెడ్డి , జీ.రాజు గౌడ్ , చాకలి రామకృష్ణ , హుసేని , చెన్న ప్ప, కెనా న్ నర్సింలు , అయ్యప్ప, అహ్మద్ , బాషా , గిన్ని సలీం, హనీఫ్ గుర్రం బాయ్ హనుమంతు, జై నరసింహయ్య , కమ్మర్ నరసింహులు , మాల జయ రాములు , ఏ మహేష్ , మిట్ట రఫీ, మైబు , తెలుగు ఆంజనేయులు ,తెలుగు శివానంద్, తెలుగు నర్సప్ప , బూడిది రాజు , జంగిటి శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళ సంబరాలను జయప్రదం చేద్దాం



నవతెలంగాణ - గట్టు

ఈ నెల 14 నుంచి వచ్చే నెల 15 వరకు జరుగుతున్న మహిళా సంబురాలను జయప్రదం చేయాలని మండల మహిళా అధ్యక్షురాలు సత్య కళ కోరారు.సోమవారం జరిగిన మండల మహిళా సమైక్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసు కొని బలోపేతం కావాలని అన్నారు. ఏపీఎం సాంబశివుడు మాట్లాడుతూ గ్రామాలలో కొత్త సంఘాలను ఏర్పాటు చేసి వారికి కూడా ప్రభుత్వ పథకాలను ఇందిర మహిళా శక్తి కార్యక్రమం, రుణ బీమా, ప్రమాద బీమా పథకం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, యూనిఫాంల తయారీ, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజి కార్యక్రమం, వడ్డీలేని రుణాలు, ఎంటర్ ప్రైజెస్ వంటి సంక్షేమ పథకాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో స్వామి, సీసీలు జయకర్, రామకృష్ణ, ఆంజనేయులు, జ్యోతి, సుదర్శన్, శివకుమార్ , మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓకే కాన్పులో ముగ్గురు పిల్లలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఓ తల్లి ఓకే కాన్పులో ముగ్గురు బిడ్డలకు జన్మనిచ్చిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని అనంత ఆస్పత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. ముగ్గురు చిన్నా రుల్లో ఒక పాప, ఇద్దరు బాబులు ఉన్నారు. ముగ్గురు కూడా ఆరోగ్యంగా ఉన్నారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ అశ్విని, డాక్టర్ వినీషారెడ్డి, డాక్టర్ బిందు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ - గట్టు



ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అరగిద్ద గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గట్టు ఎస్సై కేటి మల్లేష్ కథనం మేరకు.. గత మూడు రోజుల క్రితం అరగిద్ద గ్రామానికి చెందిన హరిజన నల్లన ఈయన గొర్రెల పొలంలోకి తీసుకు వస్తుండగా మా పొలంలోకి ఎం దుకు తీసుకొ స్తున్నావని హుస్సేన్ తిమ్మప్ప కలిసి వీరు ఎద్దుల బండి పైనున్న కర్రలతో ఆయనపై తలకు బలమైన కొట్టడంతో తీవ్ర రక్తగాయాలై కింద పడిపో యాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూ లు ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమ వారం మధ్యాహ్నంమృతి చెందినట్లు తెలిపారు. నల్లన బావమరిది ఆంజనే యులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. గద్వాల మండలం వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదా రులకు సీఎం సహాయనిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మం జూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల 38 వేలు మంజూ రయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సు భాన్ , మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హను మంతు, కాంగ్రెస్ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఈశ్వరన్న స్ఫూర్తితో..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

భూ పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిసు (సీపీఐ(ఎం))ఉమ్మడి జిల్లా కార్యదర్శి వనగంటి ఈశ్వరన్న స్ఫూర్తితో ... భూ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు . సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో వనగంటి ఈశ్వరన్న నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో బలమైన భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు భూములు, ఇళ్ల స్థలాల కోసం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను కొని యాడారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఎన్ని ఇబ్బం దులకు గురి చేసిన ప్రజల పక్కన నిలబడి నిర్బంధాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు పీడిత ప్రజల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నికరబద్ధంగా పోరాడి ప్రభుత్వ నియంతృత్వాలను ధైర్యంతో ఎదిరించిన పోరాట యోధుడు ఈశ్వరన్న అని అన్నారు. పార్టీతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాలను నిర్మించడంలో కీలకపాత్ర పోషించి భవిష్యత్‌కు బాటలు వేశారని అన్నారు. పార్టీ విధానాలను నిర్ణయాలను గౌరవించి, నిబద్ధత నిజాయితీతో క్రమశిక్షణ కలిగి ఎందరో కమ్యూనిస్టు కార్యకర్తలను తయారు చేశారని అన్నారు. వనగంటి ఈశ్వర మనస్ఫూర్తితో భూమిలేని పేదల కోసం భూ పోరాటాలు, నిర్వహించడమే ఆ మహనీయునికి అందించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి , జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ , జీ. రాజు , ఉప్పేర్ నరసింహ, పరం జ్యోతి, నాయకులు విజయ్‌కుమార్, ప్రభు దాస్, సంజీవరాజు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అణచివేత, పీడనలకు వ్యతిరేకంగా ..

పోరాటాలను ఉధృతం చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



బీజేపీ అనుసరిస్తున్న కుల, అణచివేత, దోపిడీ , పీడనలకు వ్యతిరేకంగా దళితులను సమీకరించి పోరాటాలను ఉధృతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జరిగిన కేవీపీఎస్ విస్తృతస్థాయి జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గడచిన బీజేపీ పాలన మొత్తం దళి తులను అణచివేసి, దోపిడీ, పీడనకు గురిచేసి బాని సత్వం లోకి నెట్టివేసే విధానాలను అనుస రిస్తున్న దని విమర్శించారు. బీజేపీ తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో దళితులపై నిరంతరం దా డులు చేస్తూ అంటరానితనం, వివక్షతను పెంచి పోషిస్తూ దళిత జాతిని సామాజికంగా , ఆర్థికంగా, రాజకీయంగా అణచి వేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగిస్తూ.. లౌకికత్వ భావనకు తూట్లు పొడుస్తున్నదన్నారు. విద్యా సంస్థలలో ప్రభుత్వ విభాగాలలో రిజర్వేషన్లకు కోత విధించి దళిత జాతిని మరింత అణచి వేస్తున్నదని విమర్శించారు. దళిత జాతి ఐక్యంగా ఉద్యమించి బీజేపీ మతోన్మాద విధానాలను సంఘ టితంగా ప్రతిఘటించాలన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాలు భూమిని పంపిణీ చేయాలని, కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని,దళిత వాడలలో మౌలిక సదుపా యాలు కల్పించాలని, దళిత మహిళల ఆర్థిక సాధికారత కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. .అనంతరం నూతన కేవీపీఎస్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పరం జ్యోతి, ఉపాధ్యక్షులుగా మరెన్న ,విజయ్ కుమార్ ,సవరన్న, జిల్లా కార్యదర్శిగా కరెప్ప, సహాయ కార్యద ర్శులుగా జీ.రాజు, ఆంజనేయులు , వెంకటస్వామి , రమేష్, జిల్లా కమిటీ సభ్యులుగా మద్దిలేటి ,నాగరాజు , రాజు , మహేష్ , ప్రభు దాస్ , సుధాకర్ ,ఆంజ నేయులు , స్వామి, ఉదయ్ , యువరాజు ,ఉదయ కుమార్‌లతో కలిపి 22 మందితో కమిటీని ఎన్ను కున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి , వీ.వీ నరసింహ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేపల్లె దేవదాసు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే

నవతెలంగాణ - మల్దకల్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం కొన సాగింది. స్పెషల్ ఆఫీసర్ జెడ్పీ సీఈవో కాంతమ్మ తాటి కుంట గ్రామ పంచాయతీ నందు కుటుంబ ఇంటింటి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా చూసుకునేటట్లు సర్వే చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆయా సర్వే ఆఫీసర్లకుస్పెషల్ ఆఫీసర్ జెడ్పీ సీఈవో వివరించారు. ఇం టింటి సర్వేలో ఎలాంటి అపోహలు వద్దంటూ ఈ సర్వే వివరాలు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచించి ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల నుంచి వచ్చిన సర్వే వివరాలు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు లంచం తీసుకుంటూ ..

ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీరాజ్ ఏఈ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదీ ఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయ డానికి ఓ వ్యక్తి నుంచి రూ.50 వేలు లం చం తీసుకుంటూ..ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు ఇటిక్యాల మండల పంచాయతీ రాజ్ ఏఈ పాండు రంగారావు పట్టుబడ్డాడు.

ఆధునిక కవి, సంగీతకారుడు భక్త కనకదాసు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల, ధరూర్/గట్టు

ఆధునిక కవి, సంగీతకారుడు భక్త కనకదాసు అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి , నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీ పంలో భక్త కనకదాసు 537జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కురువ కులస్తులు ఆరాధ్య దైవంగా భక్త కనకదాసు కర్ణాటక ప్రాంతంలో ఉడిపి ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో శ్రీకృష్ణుని దేవాలయంలో శ్రీకృష్ణుని దర్శించుకోవడానికి అవకాశం కల్పించేవారు కాదని, దేవాలయం వెనుక నుంచి శ్రీకృష్ణుని భక్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు. కనకదాసు ఆయన భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనుక తిరిగి కనకదాసుకు దర్శనం ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజక వర్గంలో కనక దాసు విగ్రహాలను ఏర్పాటు చేసుకొని కురువ కులస్తులు వారిని భక్తిశ్రద్ధలతో పూజించి వారి ఆరాధ్య దైవంగా భావించడం జరుగుతుందని పేర్కొ న్నారు. కనకదాసు జయంతి సందర్భంగా గద్వాలలో పండగ వాతావరణం నెల కొంది. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలలో కురవ కులస్తుల అభ్యు న్నతి, ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ధరూర్ మండలంలోని ధరూర్, ఓబులోనిపల్లి, నెట్టెంపాడు, కే.టీ.దొడ్డి మండలంలోని సుల్తాన్ పురం, చింతలకుంట, గట్టు మండలంలోని రాయపురం,ఆరగిద్ధ, మల్దకల్ మండలం ఉలిగేపల్లి , గద్వాల జిల్లా కేంద్రంలో భక్త కనకదాసు జయంతోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ హాజరై పూజా కార్యక్ర మాలు నిర్వహించి భక్త కనకాదాసు విగ్రహానికి పూలమాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప భక్తుడు, తత్వవేత్త, అనేక సంకీర్తనలు రాసిన మహా మేధావి, తన భక్తితో సైతం శ్రీకృష్ణుని ప్రత్యక్షం చేయించుకున్నటువంటి కవి, నేను అనే అహాన్ని వదిలి మనంఅనే సమా నత్వంతో ముందుకు సాగాలని చెప్పిన మహనీయుడని ఆయన సేవలను కొని యాడారు. తన సంకీర్తనల ద్వారా శ్రీకృష్ణున్ని మెప్పించిన మహా భక్తుడని, కర్నాటకలోని ఉడిపి గ్రామంలో భక్త కనకదాసు భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనుక నుంచి తిరిగి దర్శనం ఇచ్చారని అన్నారు. భక్త కనకదాసు మార్గాన ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని భక్త కనకదాసు జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల గద్వాల జిల్లా ప్రజలకు, కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ధరూర్ మండలంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో కురువ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. మాజీ జెడ్పీ చైర్ పర్సన్‌ను డప్పువాయిద్యాలు నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగ స్వామి, వెంకట్రాములు, గట్టు, మల్దకల్, ధరూర్ మండలాల అధ్యక్షులు బలరాం నా యుడు, విష్ణు, నెట్టెంపాడు గోవిందు,మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజ నేయులు, ప్రేమ్ రాజ్, వీరితో పాటు గద్వాల మండల నాయకులు గౌని శ్రీని వాస్ యాదవ్, కె.టి. దొడ్డి మండల నాయకులు విజయ్,భీమన్ గౌడ్, జ్ఞానేశ్వర్ , కురువ సంఘం నాయకులు పెద్దకిష్టన్న, కురువశ్రీనివాసులు, మల్దకల్, సీతా రాములు, అడవి ఆంజనేయులు, అమరావాయి కృష్ణారెడ్డి, డీ.ఆర్.శ్రీధర్, రాజా రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ రవి,హన్మంతు, మాజీ ఉప సర్పంచ్ సవారన్న, రవీంద్ర నాయుడు, సీసాల వెంకట్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, మధుసూదన్, మద్దిలేట్టి, సవారన్న, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమాజ రుగ్మతలకు వ్యతిరేకంగా
పోరాటం చేసిన గొప్ప నాయకుడు భక్త కనకదాసు : కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలంలోని సంకపురం, వెంకటాపురం స్టేజి, యాపాదిన్నె, కుర్వ పల్లి గ్రామాలలో భక్త కనకదాసు 537వ జయంతి వేడుకలను సోమవారం ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ తన కీర్తనల ద్వారా సమాజంలోని అసమానతలు తొలగించడంలో ఎంతో కృషి చేశా రన్నారు. దేశానికి ఆదర్శం భక్త కనకదాసు అని, కింది కులాలను గుడిలోకి రానివ్వని కాలంలోనే భక్త కనకదాసు పోరాటం చేసి గుళ్లలోకి ప్రవేశం కల్పించిన గొప్ప కవి అన్నారు. ఈ కార్యక్రమంలో యాపాదిన్నె మాజీ సర్పంచ్ మద్దిలేటి, రంగన్న, సింగల్ విండో మాజీ చైర్మన్ రాముడు, కుర్వపల్లి బజారి, కిష్టపురం ఉరుకుందు, మరియు కురువ సంఘం పెద్దలు, గ్రామల నాయకులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

కనకదాసును ఆదర్శంగా తీసుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని గట్టు, బల్గెర గ్రామంలో చింతలకుంట గ్రామంలో జరిగిన శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, కమిటీ సభ్యులు బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కవి, తత్వవేత్త,గొప్ప భక్తుడు, కురుబ సామాజికవర్గ ఆరాధ్య దైవం... కనకదాసు జీవిత చరిత్రను భావి తరాలకు తెలియజేయాలని కోరారు. మాదాసి కురువల విద్య ఆర్థిక రంగాల్లో ఎదగాలని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మెంబర్ రా కుమార్ శెట్టి .చింతలకుంట విజయ్, నూర్ పాషా, తిమ్మప్ప గౌడ్, బాసు బోజ్జయ్య నాయుడు, రాము, బజారీ, రాముడు, తిమ్మప్ప, మాచర్ల లోకేష్, నల్లారెడ్డి, కృష్ణ, గురుపాద, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు కనకదాసుల జయంతి సందర్భంగా మల్దకల్ మండల కేంద్రంలోని భక్తి మార్గంలోని కనక దాసుల విగ్రహానికి స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాసుల స్ఫూర్తిని తీసుకుని ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ధరూర్‌లో..


మల్దకల్‌లో..


గట్టులో..